# తప్పుడు లెక్కలతో జనానికి తిప్పలు తప్పించుకోను ఎవరికివారు గొప్పలు

నెల్లూరు మున్సిపాలిటీ పెంచిన ఇళ్ల పన్నులపై ఎవరు చెప్పింది నిజమో, ఎవరి వాదన సబబో అర్థమే కావడం లేదు. ఇందులో మునిసిపల్ ఆర్థిక వ్యవహారాల కంటే రాజకీయ వివాదాలు ఎక్కువ కావడంతో ఎవరికి అనుకూలమైన రీతిలో వారు మాట్లాడుతున్నారు. కమీషనర్ చెప్పడానికి, కలెక్టర్ ప్రకటనలకు పొంతన వుండడం లేదు; ఎమ్మెల్యే వివేకానందరెడ్డి విమర్శలకు, మంత్రి చంద్రమోహన్‌రెడ్డి వివరణలకు పొసగడం లేదు.

మునిసిపల్ పరిధిలో ఆస్తి పన్ను సవరణలు 1993లో జరిగాయి. పన్ను లెక్కకు ఇంటి విస్తీర్ణం పరిగణనలోకి తీసుకునే పద్ధతి అప్పుడే అమలులోకి వచ్చింది. అప్పట్లో నెల్లూరు మునిసిపాలిటీలో పన్ను కట్టే ఇళ్లు 35,908; వాటి ద్వారా వచ్చిన పన్ను మొత్తం 280లక్షలు. ఆ తర్వాత ఏడేళ్ల పాటు పన్నుల సవరణ జరగలేదు. తిరిగి 2000 సంవత్సరంలో ఈ ప్రయత్నం జరిగింది. అప్పటికి ఇళ్ల సంఖ్య 42,144కు, పన్ను మొత్తం 328 లక్షలకు పెరిగాయి. ఈ పెరుగుదల క్రమబద్ధంగా వచ్చిందే తప్ప సవరణ జరిపి కాదు. 2000మార్చిలో రివిజన్ జరిపారు. ఈ రివిజన్‌లో కొత్తగా చేరిన వాటితో పాటు, పన్ను నిర్ణయంలో లోపాలున్న ఇళ్ల సంఖ్య 18964 అని తేలింది. వీటికి కొత్తగా కోటి 35లక్షల రూపాయల పన్ను వేశారు. దానితో 2000 మార్చి నాటికి నెల్లూరులో పన్ను కట్టే ఇళ్ల సంఖ్య 52 వేల చిల్లర అని తేలింది; వీటి ద్వారా వచ్చే పన్ను మొత్తం -4 కోట్ల 63లక్షలు.

ఇప్పుడు కొత్తగా పన్నులు పెంచమని ఉత్తర్వులు చేసింది ప్రభుత్వం. మొదట ప్రతి ఇంటికి నూటికి నూరు శాతం పన్ను హెచ్చింపు చేయమని కమీషనర్లను ఆదేశించారు. అయితే దీనిపై రాష్ట్ర వ్యాప్తంగా అలజడి, ఆందోళన చెలరేగడంతో ప్రస్తుత స్థాయికి 75శాతం మించకుండా పన్ను పెంచమని తాజా ఉత్తర్వులు చేశారు. అంటే ఈ లెక్క ప్రకారం ప్రస్తుతం వున్న

**మున్సిపల్ ఇళ్ల పన్నుల వివాదంలో అధికారులు సరైన లెక్కలు చెప్పడం లేదు రాజకీయవాదులు నిజాలు వెలికి రానివ్వడం లేదు**

4కోట్ల 63లక్షల పన్ను 8కోట్ల 10లక్షలు కావాలన్న మాట. ఇది మంత్రి చంద్రమోహన్‌రెడ్డి, కలెక్టర్ గారు కల్సి చెప్పిన వివరం.

అయితే కమీషనర్ లెక్క ప్రకారం వెుత్తం ఇంటి పన్ను 10కోట్ల 7లక్షలకు చేరుతున్నది. ఆయన చెప్పే లెక్క పై లెక్కకు పూర్తి విరుద్ధంగా వుంది. 2000 నాటికి 461లక్షలుగా వుండిన పన్ను, రూల్ 16 అనే ప్రభుత్వ ఉత్తర్వులో మార్పు తర్వాత 135లక్షల రాబడి పెరిగిందని; ఆ రెండింటిని కల్పిన మొత్తానికి 75శాతం పెంపకం చేస్తే 10కోట్ల 7లక్షలౌతుందని కమీషనర్ గారు చెప్తున్నారు.

కమీషనర్ చెప్పడం లేదు కాని, ఎవరెంత అరిచి గీపెట్టుకున్నా నెల్లూరు మునిసిపల్ పరిధిలో పన్నుల మొత్తం 10కోట్లకు తగ్గకుండా చూడమని హైదరాబాద్ నుంచి ప్రభుత్వాధికారులు అల్టిమేటం జారీ చేస్తున్నారట. నా పత్రికలు నాకున్నాయి, ఈ ఆందోళనలు, మంత్రుల మాటలు వింటే పై నుంచి నాతాట వలుస్తారు, అందువల్ల నేను 10కోట్ల వరకు పెంచేది పెంచేదేనని చెప్తున్నారు కమీషనర్.

ఈ పెంపకం పై ఆందోళన జరిపిస్తున్న ఎమ్మెల్యే ఆనం వివేకానందరెడ్డి మాత్రం ఈ వాదనలేవీ వినదలచడం లేదు. మునిసిపల్ చట్టం ప్రకారం ఐదేళ్లకు ఒకసారి మాత్రమే పన్ను పెంచాలి. 2000 సంవత్సరం మార్చి నెలలో రివిజన్ జరిగింది కాబట్టి మళ్లీ 2005 వరకు పన్నుల పెంపకం జోలికి వెళ్లడానికి లేదు అన్నది వివేకానందరెడ్డి వాదన. సిపిఎం, సిపిఐ వంటి ప్రతిపక్షాలతో పాటు, మిత్ర పక్షమైన బిజెపి కూడా ఆందోళనతో గొంతు కల్పడంతో ఉద్యమం మహారంజుగా జరిపించగల్గుతున్నారు. అధికార పార్టీ కాబట్టి ప్రభుత్వ ఉత్తర్వులకు వ్యతిరేకంగా నడవకూడదన్న నియమం లేకుంటే ఛైర్మన్ అనురాధ గారు కూడా ఈ ఆందోళనలో పాలు పంచుకునే వారనడం నిజం. ఆమె బయటపడక పోయినా ఆమెకు ఆంతరంగికులనదగిన కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి వంటి కౌన్సిలర్లు పన్నుల వ్యతిరేక ఉద్యమం నడిపారు కొంతకాలం. మంత్రి గద్దించడంతో వెనక్కు తగ్గారు.

మంత్రి వాదన - పన్నుల పెంపకం సాధారణ ఇళ్ల యజమానులపై పెద్దగా పడబోదని! తాజా రివిజన్ ప్రకారం టౌన్లో వున్న మొత్తం 64వేల ఇళ్లలో తాటాకు పూరి గుడిసెలు, రేకుల ఇళ్లను పన్ను హెచ్చింపు నుంచి మినహాయించారని; సిమెంటు స్లాబు వేసిన ఇళ్లలో కూడా పాత పన్ను సక్రమంగా వుంటే అధిక భారం పడదని; అప్పట్లో ఇంటి కొలతలు మాయ చేసి వుంటే మాత్రం ఇప్పుడు కొత్తగా కొలతలు వేసి సరైన పన్ను విధిస్తున్నారని; అందువల్ల ఈ తరహా ఇళ్లవారిపై మాత్రమే పన్ను భారం పడుతున్నదని; తతిమా వారు ఆందోళన చెందవల్సిన పని లేదని మంత్రి చంద్రమోహన్‌రెడ్డి బుజ్జగించ చూస్తున్నారు.

కాని ఈ వాదనతో వివేకానందరెడ్డి ఏకీభవించడం లేదు. టౌన్లోని 64వేల ఇళ్ల కొలతలు ఎప్పుడు తీశారని ప్రశ్నిస్తున్నాడాయన. కేవలం పదంటే పది రోజులలో ఇన్ని వేల ఇళ్ల కొలతలు తీయడం సాధ్యమా అన్నది ఆయన ప్రశ్న. అది నిజమే. కమీషనర్ గారు రాజకీయవాదుల కంటే తెలివిగా నడిపించారు ఈ కొలతల నాటకం. మునిసిపల్ సిబ్బందితో ఇన్ని వేల ఇళ్ల కొలతలు తీయాలంటే కనీసం ఏడాది పడుతుందన్నది పసి పిల్లవాడికి కూడా తెల్సిన నిజం. అధికారులకు నిజంగా పన్ను సవరణ సక్రమంగా చేయాలని ఆలోచన వుంటే ఏ ప్రైవేటు ఇంజనీరింగ్ సంస్థకో బాధ్యత అప్ప చెప్పి, ఒక ప్రణాళిక ప్రకారం ఇళ్ల కొలతలు తీసి, పన్నులు నిర్ణయించి; తద్వారా ఎంత రాబడి పెరుగుతున్నదో అంచనాకు వచ్చిన తర్వాత, కొరవపడే మొత్తం వరకు పెంపకం చేసి వుండవచ్చు. దీనివల్ల సరిగా పన్ను కట్టేవారిపై భారం తగ్గి వుండేది; అలజడి, ఆందోళనలకు అవకాశం లేకుండా పోయేది.

ఆ లెక్కలు తీయడానికి ఓపిక లేక, ఇంటి పన్ను అసెస్‌మెంట్ పుస్తకం ముందేసుకుని, వున్న అంకెలకు 75శాతం హెచ్చింపు లెక్క వేయడంతో ఈ గొడవకు ఆస్కారం ఏర్పడింది.



ఇందుకూరుపేటలో 30 పడకల ఆస్పత్రికి శంకుస్థాపన చేస్తున్న సమాచార మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి. చిత్రంలో మండలాధ్యక్షుడు దువ్వూరు రాధాకృష్ణారెడ్డి వున్నారు.

**జమీన్‌రైతు**
**చందా**
సంవత్సరానికి రూ.150లు
విదేశాలకు రూ. 800లు



# శుభాభినందనలు

మాకు అత్యంత ఆప్తుడు, మాచిరకాల మిత్రుడు

## శ్రీ కె.సుధాకర్, B.Com., F.C.A.,

కేంద్ర ప్రభుత్వముచే ఆంధ్రాబ్యాంకు డైరక్టరుగా నియమింపబడటం మాకు ఆనందదాయకం. భవిష్యత్తులో ఎన్నో ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షిస్తూ హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాను.

**కె.వి.ఆర్. చంద్రశేఖరరెడ్డి**
నెల్లూరు

**పర్సా మోహన్ కుమార్**
శుశృత ఫిజియోథెరపి కాలేజి, హైదరాబాద్

**చిల్లకూరు ప్రభాకరరెడ్డి**
గ్రీన్ సిటీ డెవలపర్స్, హైదరాబాద్

**వై. కృష్ణయ్య**
చాముండేశ్వరి ఫీడ్స్, నెల్లూరు

**కె.చంద్రశేఖర్**
హైదరాబాద్

**పచ్చా శేషయ్య నాయుడు**
మురగళ్ల, ఆత్మకూరు మండలం

**కె. మదన మోహనరెడ్డి**
శ్రీ వినాయక ఆక్వా ఫుడ్స్, నెల్లూరు

**బి.వి. రత్నం చౌదరి**
అయ్యనార్ వైన్స్, చెన్నై

**బి. శ్రీనివాసులురెడ్డి**
శ్రీ పెనుశిల నరశింహస్వామి మోటారు డ్రైవింగ్ స్కూలు, నెల్లూరు

# సబ్‌జైల్లో లాహిరి, లాహిరిలో...

గూడూరు సబ్‌జైలును జైలు అధికారులు లాడ్జిగా మార్చేశారు. సబ్‌జైలుకొచ్చే ఖైదీలు జైలర్‌కు డబ్బులు ముట్టజెబితే సకల సౌకర్యాలు కల్పిస్తున్నారు. 500 రూపాయలిస్తే బయట నుంచి భోజనం తెచ్చుకొనే వసతి కల్పిస్తారు. 750 రూపాయలిస్తే ఫ్యాన్ వుండే రూము, మంచి దిండు, దుప్పటి, చాప

## జిల్లావార్తలు

ఇస్తారు. 14రోజుల పాటు రిమాండ్‌కు ఆదేశించిన ఖైదీల తరపున వాళ్లు 10వేల రూపాయలు జైలర్‌కు ముందుగా చెల్లిస్తే, రెండు పూటలా చికెన్, మటన్ బిరియానీలతో భోజనం సెల్‌లో వేయకుండా జైలు ఆవరణలోనే తిరిగే ఏర్పాటు చేస్తారు. ఈ వైపు రిమాండ్ ఖైదీలు సెల్‌ఫోన్ చేసుకొనే వసతి కూడా కల్పిస్తారు. ఖైదీల సౌకర్యార్థం భారతీయ జనతాపార్టీ వాళ్లు ఇచ్చిన 10 ఫ్యాన్లను ఇక్కడి జైలర్ అమ్ముకున్నాడు. డబ్బిచ్చే తాహతు లేని ఖైదీలను గాలి, వెలుతురు సరిగ్గాలేని సెల్‌లో పది మందికి పైగా వుంచుతున్నారు. పరమ నాసిరకం బియ్యంతో వండిన అన్నం, చెడిపోయిన కూరగాయలతో చేసిన సాంబారు, చట్నీలతో కడుపు మాడ్చుతున్నారు. సిగరెట్ ప్యాకెట్, బ్రాందీ సీసాలు కూడా లంచమిచ్చిన మరుక్షణంలోనే జైలు సిబ్బంది స్వయంగా తీసుకెళ్లి ఇవ్వడం విడ్డూరమనిపిస్తోంది. రిమాండ్ ఖైదీలను కలసుకొనే వారి బంధువుల వద్ద సైతం 250 రూపాయలు లెక్కన జైలర్ నిలబెట్టి వసూలు చేస్తున్నారు. జిల్లా కలెక్టర్ తీరిక చేసుకొని ఒకసారి ఈ జైలును సందర్శిస్తే బాగుంటుంది.

## కావలి రచయితకు జాతీయ పురస్కారం

కావలిలో ఒక టైలరు జీవితాన్ని ఇతి వృత్తంగా తీసుకొని రచయిత మహమ్మద్ కదీర్‌బాబు రాసిన కథ 'న్యూ బాంబే టైలర్స్'కు జాతీయ అవార్డు వచ్చింది. న్యూఢిల్లీలోని ప్రతిష్టాత్మక 'కథ' సంస్థ గత పదేళ్లుగా ప్రతి ఏటా ప్రతి భారతీయ భాష నుంచి ఈ అవార్డు కోసం ఒక్కో కథను ఎంపిక చేసుకొని ఇంగ్లీషులోకి అనువదించి, వాటిని 'ఫ్రైట్ స్టోరీస్' పేరుతో ప్రపంచ పాఠకులకు అందిస్తోంది. ఆ పరంపరలో భాగంగా

తొరవ 8వ పేజీలో

# రూరల్ స్వామి 'అక్రమాల' ఆసామి

నెల్లూరు రూరల్ డిఎస్పీ గోవింద స్వామి అవినీతి అక్రమాలకు అడ్డు అదుపు లేకుండా పోతోందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. నిబంధనలకు వ్యతిరేకంగా తన రూరల్ పరిధిలోకి వచ్చే స్టేషన్ల నుంచి 15 మందికిపైగా కానిస్టేబుళ్లను తన రొయ్యల గుంటలకు కాపలాకు పంపడమే కాకుండా కొంత మందిని తన స్వంత పనులు చూసేందుకు వినియోగిస్తున్నారు. ఆయన భక్తవత్సలనగర్‌లో కడుతున్న ప్రేమనగర్‌కు కావల్సిన సిమెంటు, స్టీల్స్, ఇతర సామగ్రిని వివిధ షాపుల వారి వద్ద నుంచి పోలీస్ పవర్ చూపి తీసుకొచ్చేందుకు మరికొంత మందిని వినియోగిస్తున్నారు. స్టేషన్‌లో వున్న సిబ్బంది చాలక సతమతమవుతున్న ఎస్‌ఐలు ఈ విషయమై డిఎస్పీకి ఎదురు చెప్పలేక ఇబ్బంది పడిపోతున్నారు. ఎస్పీగా శ్రీనివాసరెడ్డి పనిచేస్తున్నప్పుడే ఆయనకు తెలియకుండా ప్రతి స్టేషన్ నుంచి నెల మామూళ్లు రహస్యంగా తెప్పించుకోవడంలో 'స్వామి' గారిది అందవేసిన చేయట. ఈ దొరగారికి అధికారిక, అనధికారిక ఫ్యామిలీలుండడంతో రెండు చోట్ల నుంచి వచ్చే ఇండెంట్స్‌ను స్టేషన్

## పోలీసంటే ఎంత సులీసో?

ఇన్‌ఛార్జిలు పంపక తప్పడం లేదు. బ్రాందీ షాపుల నుంచి ప్రత్యేకంగా మామూళ్లు వసూలు చేసి ఇవ్వాలట. భక్తవత్సల నగర్‌లో ఈ చిన్న దొరగారు కడుతున్న ప్రేమనగర్‌కు ఒక ఎస్‌ఐ ఇటుకలు కానుకగా పంపితే, మరో ఎస్‌ఐ ట్రాక్టర్లతో ఇసుక, మరో ఎస్‌ఐ సిమెంటు, స్టీల్స్, టేకు, చివరకు గ్రానైట్లు సైతం సమర్పించారు. పనిలో పనిగా తాము కొంత వెనకేసుకొన్నారు. ఈ అధికారి అనధికార ఫ్యామిలీకి చెందిన సుపుత్రుడు ఇటీవల మండపాల వీధిలో ట్రాఫిక్ నిబంధలను అతిక్రమించి కారుపెట్టగా జరిమానా వేసిన ట్రాఫిక్ సిఐను విదిలించి కొట్టివెళ్లిన విషయం పాఠకులకు తెలిసిందే. ముత్తుకూరులో ఈ దొర త్రవ్వించిన రొయ్యల గుంటల వద్ద మేత వేయడం వంటి పనులమూకానిస్టేబుళ్లు చేయలేకలబోదిబో మంటున్నారు. పట్టిన రొయ్యలను అమ్ముకొచ్చే పనిని సైతం కానిస్టేబుళ్లే చేస్తున్నారు. కోవూరులో ఇటుకలు ఇవ్వనని చెప్పిన బట్టీ యజమానిని ఒక కేసులో ఇరికించను ఈ దొర ప్రయత్నించినట్లు తెలిసింది. రూరల్ పరిధిలోకి వచ్చే అన్ని స్టేషన్లలోని ముఖ్య నాయకులకు తానే స్వయంగా

తొరవ 7వ పేజీలో

# జిల్లాలో నీరే, నీరు

గత ఏడాది జిల్లాలో కుంభవృష్టిగా వర్షాలు పడడం వల్ల భూగర్భ జలమట్టం పెరగ్గా, సమాచారమంత్రి చంద్రమోహన్ రెడ్డి మాత్రం 10కోట్ల వ్యయంతోజిల్లాలో కట్టిన చెక్‌డ్యాముల వల్ల గత రెండేళ్ల కన్నా రెండడుగుల భూగర్భ జలమట్టం పెరిగిందంటున్నారు. 6తేది రాపూరు నియోజకవర్గ పరిధిలోని దొంతాలి, బిరుదవోలు గ్రామాలలో చెక్‌డ్యాంల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన అనంతరం మంత్రి మాట్లాడారు. రోజురోజుకు అడుగంటి పోతున్న భూగర్భ జలాలను పరిరక్షించుకొనేందుకు చెరువులలో

సోమిరెడ్డి

పూడికతీత, చెక్‌డ్యాంలు, రాక్‌ఫిల్ డ్యామ్‌లు నిర్మించాల్సిన అవసరం ఎంతైనా వుందన్నారు. ఇటీవల తుఫానులకు జిల్లాలో దెబ్బతిన్న 217 చెరువుల శాశ్వత మరమ్మత్తులకు 23కోట్ల రూపాయలు మంజూరైనట్లు చెప్పారు. సోమశిల ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేసేందుకు ఫాస్ట్ ట్రాక్ పథకం క్రింద 69కోట్ల రూపాయల కేంద్ర ప్రభుత్వ నిధులు విడుదలయ్యాయన్నారు. జిల్లా కలెక్టర్ అనంతరాము, ఆర్డీఓ వెంకటేశ్వర్లు, రూరల్ మండలాధ్యక్షుడు టి.వి.రమణారెడ్డి, డిఆర్‌డిఏ పిడి సుబ్బరామిరెడ్డి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.


# కంటిని కనురెప్పలా కాపలా కాచి...

మే 15వ తేదికి ఎనిమిది వసంతాలు ముగించుకొని 'నవ' వసంతంలోకి అడుగిడుతున్న శుభ తరుణాన పొగతోటనందలి, మాక్లినిక్ నందు ఉచిత కంటివైద్య శిబిరం నిర్వహించబడును.

వార్షికోత్సవమే కాదు 8వ హార్షికోత్సవం కూడా

మే 15 బుధవారం ఉచిత కంటి వైద్య శిబిరం

ప్రతి ఆదివారం...
కుట్టు, కట్టు, మత్తుసూదిలేని ఫ్యాకో ఆపరేషన్లు, మడచగలిగే కటకాలు
(Phaco emulsification &foldable IOL's)
మదురై డాక్టరుగారి ఆధ్వర్యంలో...

ప్రతి నాల్గవ శుక్రవారం
మధుమేహ కంటి వ్యాధులకు (డయాబెటిక్ రెటినోపతి) లేజర్ చికిత్స - డా. అగర్వాల్ కంటి వైద్యశాల
చెన్నై డాక్టర్ల ఆధ్వర్యంలో...

ముందుగా అపాయింట్‌మెంట్ తీసుకొనవలసినదిగా ప్రార్థన...

అరవింద్ నేత్రాలయ
aravind nethralaya



డా॥ శాంతికుమార్‌రెడ్డి
MS.,FGO, FPSM మదురై

16/1202, కస్తూరిదేవినగర్, పొగతోట, నెల్లూరు. ఫోన్: 329639

